## చిత్త నక్షత్రము

చిత్తనక్షత్రము 1,2 పాదములు కన్య రాశి యందు 3,4 పాదములు తులా రాశి యందు గలవు.

కన్య రాశి

మొదటి పాదము 23. 20 నుంచి 26. 40 - పే

రెండవ పాదము 26. 40 నుంచి 30. 00 - పో

తుల రాశి

మూడవ పాదము 0. 00 నుంచి 3. 20 - రా

నాలుగవ పాదము 3. 20 నుంచి 10. 00 - రి

1. జనకాల దశాధిపతి : కుజ దశ - 7 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : 1,2 పాదములకు బుధుడు, 3,4 పాదములకు శుక్రుడు
3. నాడి : మధ్యనాడి
4. గణము : రాక్షస గణము
5. యోని : పులి
6. రజ్జు : మస్తకము
7. నక్షత్రము: సవ్య
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి : తామస
10. స్థితి: పిత్త
11. జపసంఖ్య : 7, 000
12. నవధాన్యములు: కందులు
13. నక్షత్రాధిపతి: విశ్వకర్మ, ఇంద్రుడు
14. ముఖము: తిరో
15. ఇష్టదేవత: విష్ణు

sakalapoojalu

16. అదృష్ట నక్షత్రము: ఆరుద్ర

17. వ్యతిరేక నక్షత్రము: భరణి

18. వేద నక్షత్రములు: మృగశిర, ధనిష్ఠ, పూర్వాషాడ

19. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష : త్రిముఖి

20. వృక్షము: తాటి

21. పక్షి: గరుడ

22. అదృష్ట దిశ : 1,2 పాదములు దక్షిణ దిశ, 3,4 పాదములు పడమర దిశ

23. అదృష్ట వారము: 1,2 పాదములు శుక్రవారము, 3, 4 పాదములు బుధ వారము

24. అదృష్ట రంగు 1, 2 పాదములు తెలుపు, 3, 4 పాదములు నారింజ రంగు

25. ఉంగరపు రాయి : 1, 2 పాదములు, వజ్రము, 3, 4 పాదములు పచ్చ

26. వర్ణము: క్షత్రియ

27. అనుకూల నక్షత్రములు: 1,2 పాదములు - ఆరుద్ర, పుష్యమి, ఉత్తర, హస్త, అనూరాధ, శతభిష, ఉత్తరాభాద్ర. 3, 4 పాదములు - అశ్విని, ఆరుద్ర, పుష్యమి, మఖ, స్వాతి, మూల, ఉత్తరాభాద్ర

28. ప్రతికూల నక్షత్రము: 1,2 పాదములు అశ్విని, భరణి, మఖ, పుబ్బ, విశాఖ, మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ. 3, 4 పాదములు - భరణి, కృత్తిక, రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, జ్యేష్ట, ఉత్తరాషాడ, శ్రవణం

## చిత్త నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

మొదటి పాదమందు పురుష లేక స్త్రీ శిశువు జనమైనను తండ్రికి దోషము, రెండవ పాదములో ఏ శిశువు జన్మించినను తల్లికి దోషము, మూడవ పాదములో ఏ శిశువు జన్మించినాను సోదరులకు దోషము నాలుగవ పాదములో జన్మించిన సామాన్య శాంతి. ఈ నక్షత్రము నందు జన్మించినవారి నేత్రములు పెద్దవిగా నుండును, చిత్ర విచిత్ర వస్త్రములు ధరించుట యందు ఆసక్తి గలవారు, బహు ఆలోచనా పరులు కాని మితభాషులు, తమకృషిపై అధిక విశ్వాసము గలవారు, తమ భావములు ఇతరులకు తెలియనీయరు, భాగస్వామ్యము, లేక భార్య వలన ధన లాభము పొందెదరు, విచక్షణా జ్ఞానము గలవారు, దుర్మార్గులను ఎదిరింతురు, స్త్రీల యందు అభిమానము ఎక్కువ, శీఘ్ర గ్రాహకులు, స్త్రీల మాటలు వినుటయందు ఆసక్తి ఎక్కువ, విద్య అంతగా రాణించదు, విఘ్నములతో పూర్తి చేయుదురు, వీరికి అనుకోని ప్రమాదములు వాహనముల వలన గాని, ఆయుధముల వలన కాని సంభవించును, బాల్యములో ఇబ్బందులు ఎదుర్కొంటారు. దత్తు పోవుట లెక స్వజనులకు దురముగా పెరుగుటకు అవకాశము ఉంది. ఇతరుల ఆర్థిక

సాయముతో జీవితములో ముఖ్యఘట్టాలు పూర్తి చేసుకుంటారు. తాను అనుభవించిన కష్టాలు జీవితములో మరెవ్వరు అనుభవించ కూడదని అహర్నిశలు కష్టపడతారు. అర్ధరహితమైన క్రమశిక్షణ కారణంగా స్వజనులు దారి తప్పుతారు. ఎక్కువగా అభిమానించి ప్రాణప్రదముగా భావించిన వారు జీవితములో దూరము ఔతారు. వాదనా పఠిమ కారణముగా న్యాయస్థానాలలో, ప్రజాబాహుళ్యములో అనుకూల ఫలితాలు సాధించినా కుటుంబములో అందుకు ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొంటారు. సహచరులంతా ఒక్కటిగా ఈ నక్షత్ర జాతకులను దూరముగా ఉంచుతారు. పెద్దలు, ఉన్నత స్థానాలలో ఉన్న వరి నుడీ ప్రతికూలమైన తీర్పులను ఎదుర్కొంటారు. విపరీతమైన కోపము, పోరుబెట్టడము, జరిగిపోయిన వాటిని పదే పదే గుర్తుకు తెచ్చుకోవడము వలన కావలసిన వారికి అమ్దరికీ దురము ఔతారు. ప్రయోజనము లేని చర్చలు, కోపతాపాలు జీవితములో చేదు అనుభవాలకు దారి తీస్తాయి సంతానము ఉన్నత స్థితికి వస్తారు విదేశీవ్యవహారాలు ఆలస్యముగా కలసి వస్తాయి వస్తువలను బాగు చేయడము(రిపేరు వర్క్), సాహసకృత్యాలు, సాంకెతిక పరిఙ్ఞానము అగ్నికి సంబంధించిన వ్యాపారాలు కలసి వస్తాయి అందరిలో ప్రత్యేకత సాధించాలన్న కోరిక వలన వివాదాస్పదమై అనుకూల ఫలితాలను ఇస్తుంది జీవితములో అన్నిటికీ సర్దుకు పోయే భార్య లభిస్తుంది జీవిత మధ్య భాగములో స్థిరాస్థులు కలిసి వస్తాయి పాడి, పంట, వ్యవసాయము పట్ల ప్రత్యేక అభిరుచి ఉంటుంది. స్త్రీలు అయినచో పైకి కఠిన స్వభావమును కలిగినను కరుణ దయగాలవారు అగుదురు, ఇతరులకు ఉపకారము చేయుటకు ఆసక్తి గలవారు . ఈ నక్షత్రము వదూవరులకు చిత్త ఏక నక్షత్రమైనను దోషము పనికిరాదు, వదూవరులకు మధ్య నాడి అయినాను పనికి వచ్చును, చిత్త యందు జన్మించిన స్త్రీకి మృగశిర, ధనిష్ఠ, పూర్వాషాడ నక్షత్రములందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు.